# ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!





## కాంగ్రెస్‌ను నమ్మితే కరెంటు బాధలు తప్పవు

రుద్రూర్ : కాంగ్రెస్ పార్టీని నమ్మితే రైతులకు మళ్లీ కరెంటు బాధలే. రాత్రిపూట పొలాలకు పోవాల్సి వస్తుంది. మూడు గంటల కరెంటు ఇస్తే పొలాలు సరిగ్గా పండక అప్పులపాలవుతాం. కరెంటు సరిగ్గా రాక పంటలు ఎండిపోతయ్. మోటర్లు కాలిపోతయ్. కాంగ్రెస్ రైతులను అయోమయంలో పడేస్తోంది. రైతులు 10హెచ్‌పీ మోటర్లు కొనలేరు. ఆ మోటర్లను వాడితే ట్రాన్స్‌ఫార్మర్లు పేలిపోతాయి. మొత్తం అన్నీ మార్చడం సాధ్యం కాదు. అప్పట్లో కరెంటు కోసం ధర్నా చేసినం.

**- గొంటి పోశెట్టి, రైతు, కొందాపూర్**

## రైతును ముంచినోడు నాశనం ఐతడు.

నా చిన్ననాటి నుంచి వ్యవసాయం చేస్తున్న. మోట కొట్టి పొలానికి నీరు పారించిన. కాంగ్రెస్ పాలనలో అరకొర కరెంట్‌తో అవస్థలు పడ్డ. రాత్రంతా పొలాల్లో గుడిసె వేసుకుని పాములు విష పురుగులతో బాధలు పడ్డా. తెలంగాణ వచ్చినంక సీఎం కేసీఆర్ ఒక్కొటి బాగు చేసుకుంటా వచ్చిండు. 24గంటలు ఉచిత కరెంటు ఇచ్చి ఎవుసాన్ని పండుగ జేసిండు. దాన్ని ఓర్వలేక రైతన్నను ఆగం చేయడానికి కాంగ్రెసోళ్లు కుట్ర చేస్తున్నరు. రైతులను ముంచాలని చూస్తున్న రేవంత్‌కు తగిన గుణపాఠం చెప్తం.

**- పలాంచ రాంరెడ్డి, రైతు, గోవూర్, మోస్రా మండలం**

## రేవంత్‌రెడ్డికి ధిమాక్ సర్కాయించింది..

ఎన్నికల టైంల రేవంత్‌రెడ్డి ఏం మాట్లాడుతున్నడో ఆయనకే అర్థమైతలేదు. ఎవరైనా మూడు గంటల కరెంటుతో పంటలు పండిస్తరా? మనం ఏ కాలంలో ఉన్నం. చంద్రమండలం మీద ప్రయోగాలు చేస్తున్న రోజుల్లో పాతకాలం నాటి మాటలు మాట్లాడితే ఎట్లా. అసలు రేవంత్‌కు వ్యవసాయం అంటే తెలుస్తదా? తెలిస్తే ఈ 10హెచ్‌పీ మోటరు పెడ్తా అనడు. అయినా రైతులు రేవంత్‌ను, కాంగ్రెస్‌ను నమ్మే పరిస్థితిలో లేరు. వాళ్లు జేసే ఆగమాగం పనులను గమనిస్తున్నం. సీఎం కేసీఆర్‌తోనే మా భూములు పచ్చబడ్డయి. మా కుటుంబాలు సంతోషంగా ఉన్నాయి. ఇంత మంచి చేసిన కేసీఆర్‌ను వదులుకుంటమా? కేసీఆర్‌నే గెలిపిస్తం.

**- కారుగం మల్లారెడ్డి, రైతు, చందూర్**



# హస్తం వస్తే చస్తం..

### కాంగ్రెస్ పాలనలో కరెంటు కటకటతో ఇబ్బందులు పడ్డాం

## 3గంటల కరెంటుతో ఎవుసం చేయలేం..



బోర్లలో 10హెచ్‌పీ మోటరు వేసి నీళ్లు తోడాలంటే భూమిలో అంత నీరుండాలి కదా. ఆ మోటరు వ్యవసాయానికి పనికిరాదు. కాంగ్రెసోళ్లు చెప్పినట్లు మూడు గంటల కరెంటుతో ఎవుసం చేయలేం. పంటలు ఎండిపోయే పరిస్థితి వస్తుంది. రైతులకు మళ్లీ కష్టాలు ఎదురవుతాయి. దీంతో పచ్చని పంట భూములన్నీ బీడుగా మారే ప్రమాదం ఉన్నది. వ్యవసాయం బంద్ అయితే దాని ప్రభావం అన్నింటిపై పడుతుంది. సాగు విస్తీర్ణం తగ్గిపోయి ధాన్యం కొరత ఏర్పడే అవకాశం ఉన్నది. కేసీఆర్ పాలనలో మంచిగైన వ్యవసాయాన్ని కాంగ్రెసోళ్లు వచ్చి ఖతం చేయాలని చూస్తున్నరు. అట్లాంటి కాంగ్రెసోళ్లను అధికారంలోకి రాకుండా చూస్తాం. ఓటుతో బుద్ధి చెప్తాం.

**- ఫకీరానాయక్, రైతు, సులేమాన్ నగర్**



## కాంగ్రెసోళ్ల పాలనలో రైతులు పొలాల కాడనే సచ్చిపోయిండ్రు

కాంగ్రెసోళ్ల పాలనలో పొలాలకు రాత్రి టైంల కరెంటు ఇస్తే.. కరెంటు రాంగనే ఆత్రమాత్రం పొలాలకు వెళ్లిన రైతులు ప్రమాదాల బారినపడి చనిపోయిండ్రు. చీకట్లో పాముకాట్లతో కొంతమంది సచ్చిపోతే. రాత్రిపూట సుద్రాయించక కరెంటు షాక్‌తో మరికొంత మంది రైతులు సచ్చిపోయిండ్రు. ఇప్పుడు మళ్లా మూడు గంటల కరెంటు ఇస్తే అదే పరిస్థితి వస్తది.

**- కుర్మ అబ్బులు, రైతు, చిక్కడ్‌పల్లి**



## కాంగ్రెస్ వస్తే మళ్లీ రోడ్లపై ధర్నాలే..

కాంగ్రెసోళ్లు చెబుతున్న మూడు గంటల కరెంటు, 10హెచ్‌పీ మోటర్లతో రైతులకు అన్నీ కష్టాలే. చిన్న, సన్నకారు రైతులు 10హెచ్‌పీ మోటర్లు కొనే పరిస్థితే ఉండదు. మూడు గంటల కరెంటు అంటే అందరూ ఒకేసారి మోటర్లు ఆన్ చేస్తరు. మోటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతాయి. కాంగ్రెసోళ్ల పాలనలో రైతులంతా రోడ్లెక్కి ధర్నాలు చేసినా కరెంటు ఇవ్వలేదు. పంట చేతికొచ్చిన సమయంలో కరెంటు ఇబ్బందులతో నష్టపోయింది చాలు. కాంగ్రెస్ నాయకుల పిచ్చి మాటలను నమ్మొద్దు. బీఆర్ఎస్ ఇస్తున్న 24 గంటల కరెంటుతో దర్జాగా వ్యవసాయం చేస్తున్నం. కాంగ్రెసోళ్లు వస్తే కరెంటు కోసం మళ్లీ రోడ్లపై ధర్నాలు చేసే పరిస్థితి దాపురిస్తుంది.

**- రవి, యువ రైతు, చిక్కడ్‌పల్లి**



## కాంగ్రెసోళ్లకు కర్రుకాల్చి వాతపెడ్తం..

కాంగ్రెసోళ్లకు వ్యవసాయంపై అవగాహన లేదు. మూడు గంటల కరెంటు ఇస్తే ఏ పనిచేసుకోవాలన్నా సుదురాయించదు. 10హెచ్‌పీ మోటర్లు పెట్టుకుంటే ఓవర్ లోడ్‌తో ట్రాన్స్‌ఫార్మర్లు, మోటర్లు కాలిపోతాయి. రైతులకు చాలా నష్టం వాటిల్లుతుంది. తెలంగాణ ప్రభుత్వం నాణ్యమైన 24 గంటల కరెంటు ఇస్తుండడంతో రైతులు సంతోషంగా పంటలు పండించుకుంటున్నరు. రైతులకు రాత్రి పొలాల కాడికి పోయే బాధ తప్పింది. ఎప్పుడు అవసరమైతే అప్పుడే కరెంటు వాడుకుంటున్నాం. రైతులందరికీ నాణ్యమైన కరెంటు వస్తున్నది. మూడు గంటల కరెంటు చాలంటున్న కాంగ్రెసోళ్లకు కర్రు కాల్చి వాత పెడ్తం.

**- రఘు, రైతు**



## రైతులను ఆగంజేద్దమనుకుంటున్రు..

చందూర్: సీఎం కేసీఆర్ పాలనలో రైతు రాజు లెక్క బతుకుతుండు. మళ్లా ఈ కాంగ్రెసోళ్ల లొల్లి ఏందో అర్థమైతలేదు. 3 గంటల కరెంటు, 10హెచ్‌పీ మోటర్లు పెట్టాలంటున్నడు. రైతులకు నష్టమైన పనులు ఎందుకు చేయాలనుకుంటున్నరు. రైతులు ఊరుకుంటరా ముందే బొందపెడ్తరు. రైతన్నకు ఇబ్బందిపెట్టినోడు చరిత్రల నిలువలె. చరిత్రహీనులుగా పేరు తెచ్చుకున్న వాళ్లలో రేవంత్ ఒకడు. రైతు దర్జాగా బతుకుతున్న సమయంలో ఈపిచ్చి కూతలు కూసుడు సరికాదు. రైతన్న కన్నెర్ర చేస్తే భస్మం అవుతడు.

**-రవీందర్ గౌడ్, రైతు, చింతకుంట, మోస్రా మండలం**

